విశాఖపట్టణం
శుక్రవారం 29 మే 2026

For a pure tomorrow..

# జయ జయహే

jayajayahey.in | సంపుటి: 9 | సంచిక: 125 | వెల: రూ.5/- | పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## వెంకన్న సాక్షిగా......
# ఏ తప్పు చేయలేదు



### మద్యం కుంభకోణంలో సాయిరెడ్డిని విచారించిన ఈడీ

### మద్యం కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి మాత్రమే కింగ్ పిన్ అని వెల్లడి

2



# సిద్ధరామయ్య రాజీనామా

### డీకే శివకుమార్ కు సీఎంగా పగ్గాలు

### శరవేగంగా మారిన కర్ణాటక సమీకరణాలు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

కర్ణాటకలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోయాయి. గత కొంతకాలంగా ఊగిసలాడుతున్న నాయకత్వ మార్పు ఎట్టకేలకు ఖరారైంది. సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. దీంతో మూడేళ్ల సిద్ధరామయ్య ప్రభుత్వానికి తెరపడగా.. కొత్త ముఖ్యమంత్రిగా డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టడం దాదాపు ఖాయమైంది. శుక్రవారం సీఎల్పీ భేటీ జరగనుంది. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ను ఎన్నుకోనున్నారు. ఇవాళ సాయంత్రం సిద్ధరామయ్య ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో సోనియా, రాహుల్ గాంధీలను కలవనున్నారు. గురువారం ఉదయం బెంగళూరులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఒక కీలక పరిణామం ..మిగతా 2లో

# తెలుగు జాతి శిఖరం ఎన్టీఆర్

## పట్టుదల, ఆత్మవిశ్వాసానికి స్ఫూర్తి



### ఆశయ సాధనలో భాగమే మహిళలకు 33 శాతం సీట్లు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాఖ్యలు

### ఎన్టీఆర్ కు భారత రత్న ప్రకటించాలి

### మహానాడులో టీడీపీ నేతల ఏకగ్రీవ తీర్మానం

(నెల్లూరు - జయజయహే)

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెల్లూరులో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకల్లో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. దేశానికి, తెలుగుజాతికి ఆయన చేసిన అసమాన సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'భారతరత్న' పురస్కారాన్ని ప్రకటించాలని మహానాడు వేదికగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుజయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌కు 'భారత రత్న' ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహానాడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఒక సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి, వెండితెరపై తిరుగులేని స్టార్‌గా ఎదిగి, కేవలం తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ..మిగతా 2లో

# ఆదాయంలో టీడీపీ టాప్


### అదే దారిలో టీఎంసీ

### మూడో స్థానంలో వైసీపీ

### ప్రాంతీయ పార్టీల్లో వీరిదే అగ్రస్థానం

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ప్రాంతీయ రాజకీయ పార్టీల ఆర్థిక పరిస్థితిపై ఏడీఆర్ తాజాగా ఒక ఆసక్తికరమైన నివేదికను విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విశ్లేషించిన 36 ప్రాంతీయ పార్టీల గణాంకాలను పరిశీలిస్తే, పార్టీల ఆదాయం భారీగా తగ్గగా, ఖర్చులు మాత్రం ఆదాయాన్ని మించిపోయినట్లు స్పష్టమవుతోంది. ఏడీఆర్ నివేదిక ప్రకారం, ..మిగతా 2లో







### ప్రపంచ భద్రత కోసమే
# ఇరాన్‌తో యుద్ధం

### హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

### చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు

2



### జగన్‌కు ఇప్పుడు
# ట్యూబ్ లైట్ వెలిగింది

### డీఎస్సీ పూర్తయిన ఆరు నెలల తర్వాత ఆరోపణలా

### దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

### మహానాడులో క్యాడర్ మరో రికార్డు

### 11 లక్షల మంది హాజరు నమోదు

### మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలు

(అమరావతి - జయజయహే)

11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరై.. మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం ..మిగతా 2లో

# ఎకరం రూ. 237 కోట్లు

## రాయదుర్గంలో రికార్డు ధర

### హైదరాబాద్‌లో అత్యధిక రేట్ ఇదే

### టీజీఐఐసీ వేలంలో కళ్లు చెదిరే రేంజ్




(హైదరాబాద్ - జయజయహే)

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేవలం ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మారుతున్న భాగ్యనగరం తన రికార్డులను తానే తిరగరాస్తోంది. తాజాగా రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన ఈ-వేలంలో భూముల ధరలు కళ్ళు చెదిరే రీతిలో పలికాయి. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ..మిగతా 2లో

### నీట్ ఘటనలో కేంద్ర మంత్రి
# రాజీనామా చేయాలి

### ప్రధాని మౌనంతో లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్ అంధకారం

### రాజీనామా చేసే వరకు పోరాటం చేస్తానన్న రాహుల్



ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

నీట్ పేపర్ లీకేజీ ఘటనలో ప్రధాన బాధ్యుడిగా భావిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయడం ..మిగతా 2లో

# తెలుగు జాతి శిఖరం ఎన్టీఆర్

మొదటి పేజీ తరువాయి...

కొనియాడారు. "చరిత్ర ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో నిలిచిపోయే మహనీయుడు ఆయన. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఆయన చేసిన పాలన నేటికీ ఆదర్శం" అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనలో భాగంగానే లోకేశ్ మహిళలకు 33 శాతం సీట్ల కేటాయింపు ప్రకటన చేశారని గుర్తుచేశారు.

ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉప్పొంగుతాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన స్థాయి క్రమశిక్షణ, ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదన్నారు. నీతి, నిజాయితీలతో రాజకీయాల్లోకి వచ్చి, పార్టీ పెట్టిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి రికార్డు సృష్టించారు. ఆయన ఎక్కడ ఉన్నా, ఏం చేసినా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే పరితపించారు. ఎన్టీఆర్ పాలన సమాజంలోని అన్ని వర్గాలకు భరోసా ఇచ్చిందని చంద్రబాబు గుర్తు చేశారు. "దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ లాంటి నాయకుడు మరొకరు లేరు. ప్రాంతీయ పార్టీగా ప్రస్థానం ప్రారంభించి, కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో తెలుగుదేశం కీలక పాత్ర పోషించేలా ఆయన పునాదులు వేశారు." అని చంద్రబాబు తెలిపారు.

భవిష్యత్ నాయకత్వాన్ని తయారు చేసే క్రమంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. నిన్న జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు లోకేష్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను పార్టీలో మనమే ముందుగా అమలు చేద్దామని పిలుపునిచ్చారు. అలాగే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. "విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు జాతి గర్వించదగ్గ మహనేత ఎన్టీఆర్‌కు 'భారత రత్న' ప్రకటించడం ప్రతి తెలుగువాడి కోరిక. ఇది కేవలం ఒక పార్టీ డిమాండ్ కాదు, కోట్ల మంది తెలుగు ప్రజల మనోభావం. దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చిన ఆ మహోన్నత నాయకుడికి



అత్యున్నత పురస్కారం దక్కాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

నందమూరి కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నారా భువనేశ్వరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్‌కు ఖచ్చితంగా భారతరత్న వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ విషయంలో కేంద్రాన్ని మరోసారి కోరతామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. అంతకుముందు ఉదయాన్నే హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ నివాళులర్పించారు. తాతగారి సేవలను గుర్తుచేసుకున్న ఆయనకు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. జూనియర్ ఎన్టీఆర్ తిరిగి వెళ్తున్న సమయంలో అభిమానులు 'సీఎం.. సీఎం..' అంటూ నినాదాలు చేయడంతో ఘాట్ పరిసరాలు హోరెత్తాయి. మొత్తంగా, ఎన్టీఆర్ ఆశయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆయన గౌరవార్థం భారతరత్న ఇవ్వడమే తెలుగుజాతికి లభించే అసలైన గౌరవమని టీడీపీ శ్రేణులు ముక్తకంఠంతో చాటిచెప్పాయి.

### వెంకన్న సాక్షిగా......

# ఏ తప్పు చేయలేదు

**మద్యం కుంభకోణంలో సాయిరెడ్డిని విచారించిన ఈడీ**

**మద్యం కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి మాత్రమే కింగ్ పిన్ అని వెల్లడి**

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**



ఏపీ మద్యం కుంభకోణం కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయ సాయిరెడ్డిని ఈడీ సుమారు ఏడున్నర గంటల పాటు విచారించింది. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో అధికారులు ఆయనను విచారించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మద్యం పాలసీ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. తాను ఎవరి పేర్లను అధికారులకు చెప్పలేదని వెల్లడించారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన విషయాలన్నీ రాజ్ కెసిరెడ్డికి మాత్రమే తెలుసని చెప్పానని వెల్లడించారు. కేసు దర్యాప్తులో భాగంగా గతంలో సీజ్ చేసిన మొబైల్ ఫోన్‌లలోని వివరాలను ఈడీ అధికారులు సేకరించారని తెలిపారు. లోపల ప్రశ్నలు, విచారణలు పెద్దగా ఏమీ జరగలేదని పేర్కొన్నారు. తన ఫోన్‌లోని డేటా ట్రాన్స్ ఫర్ కోసం పిలిచినట్లు చెప్పారు. వారికి అవసరమైన సమాచారం తన ఫోన్‌లో ఉంటుందనే ఉద్దేశంతో ఆ డేటాను తీసుకున్నట్లు చెప్పారు. మద్యం పాలసీ కుంభకోణం ఎలా జరిగింది, ఏం జరిగిందనే విషయాలు తెలిసిన వ్యక్తి రాజ్ కెసిరెడ్డి మాత్రమే అన్నారు. ఇప్పటి వరకు తాను ఆయన ఒక్కరి పేరు తప్ప ఎవరి పేరునూ చెప్పలేదని అన్నారు. సిట్ అధికారులకైనా, ఈడీ అధికారులకైనా తాను ఇదే విషయం చెప్పానని అన్నారు. తనను ఎవరు లక్ష్యంగా చేసుకున్నా భయపడే వ్యక్తిని కాదని వ్యాఖ్యానించారు. తిరుమల వెంకన్న సాక్షిగా తాను ఎలాంటి తప్పు చేయలేదని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఆదాయంలో టీడీపీ టాప్

మొదటి పేజీ తరువాయి...

విశ్లేషించిన 36 పార్టీలలో తెలుగు దేశం పార్టీ అత్యధిక ఆదాయాన్ని ఆర్జించిన ప్రాంతీయ పార్టీగా నిలిచింది. టీడీపీ ₹228.31 కోట్ల ఆదాయంతో మొదటి స్థానంలో ఉంది (మొత్తం ఆదాయంలో 19.14%), తృణమూల్ కాంగ్రెస్ ₹219.35 కోట్లతో రెండో స్థానంలో నిలిచింది. వైఎస్సార్ కాంగ్రెస్ ₹140.39 కోట్లతో మూడో స్థానంలో ఉంది. మొత్తం మీద టాప్-5 పార్టీలే ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయంలో 69% వాటాను కలిగి ఉండటం విశేషం. ఆదాయం విషయంలో మూడో స్థానంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఖర్చు చేయడంలో మాత్రం అందరికంటే ముందుంది.

వైఎస్సార్‌సీపీ ఖర్చు ₹340.20 కోట్లు (ఇది ఆ పార్టీ ఆదాయం కంటే 142% ఎక్కువ). బీజేడీ ₹288.44 కోట్ల ఖర్చుతో రెండో స్థానంలో ఉంది. టీఎంసీ ₹227.59 కోట్లు ఖర్చు చేసింది. ఏడీఆర్ నివేదిక ప్రకారం, 36 పార్టీలలో 21 పార్టీలు తమ ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేశాయి. సగటున ప్రాంతీయ పార్టీల వ్యయం వాటి ఆదాయం కంటే 20% ఎక్కువగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంతో (2023-24) పోలిస్తే, ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయం 51% కంటే ఎక్కువ ( ₹1,270.23 కోట్లు) తగ్గింది. మరోవైపు, ఆదాయం మిగిల్చుకున్న పార్టీలలో టీడీపీ అగ్రస్థానంలో ఉంది. ఈ పార్టీ తన ఆదాయంలో ₹166.98 కోట్లను ఖర్చు చేయకుండా మిగిల్చుకుంది. చట్టప్రకారం అక్టోబర్ 31 లోపు ఆడిట్ నివేదికలు సమర్పించాల్సి ఉండగా, 31 పార్టీలు (డీఎంకే, శివసేన, ఎన్సీపీ వంటివి) నివేదికలను అప్‌లోడ్ చేయలేదు. సమర్పించిన వాటిలో కూడా 21 పార్టీలు గడువు ముగిసిన తర్వాతే వివరాలు ఇచ్చాయి. రాజకీయ నిధుల్లో పారదర్శకత పెరగాలని, నిబంధనలు ఉల్లంఘించే పార్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏడీఆర్ సూచించింది.

# సిద్ధరామయ్య రాజీనామా

మొదటి పేజీ తరువాయి...

చోటుచేసుకుంది. క్యాబినెట్ సహచరులతో సిద్ధరామయ్య ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ కాస్తా ఆయన వీడ్కోలు సమావేశంగా మారిపోయింది. ఈ సమావేశంలో సిద్ధరామయ్య తాను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో కాబోయే సీఎం డీకే శివకుమార్‌తో పాటు మంత్రులందరూ పాల్గొన్నారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి, రాష్ట్ర పగ్గాలను డీకే శివకుమార్‌కు అప్పగించాలని కాంగ్రెస్ హైకమాండ్ తనను కోరినట్లు సిద్ధరామయ్య భావోద్వేగంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు వివరించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్.. సిద్ధరామయ్యను హత్తుకుని, ఆయన పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకోవడం గమనార్హం.

**రాహుల్ గాంధీ సందేశంతోనే..**

మంగళవారం కాంగ్రెస్ అధిష్టానం సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లను అత్యవసరంగా ఢిల్లీకి పిలిపించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, రణదీప్ సింగ్ సుర్జేవాలాలతో జరిగిన వరుస సమావేశాల్లోనే ఈ అధికార మార్పిడి ఫార్ములా ఖరారైంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా సందేశం రావడంతోనే సిద్ధరామయ్య ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో కూడా రాహుల్ గాంధీ చెబితే తాను నిమిషాల్లో పదవి నుంచి తప్పుకుంటానని సిద్ధరామయ్య పదేపదే ప్రకటించారు. అధిష్టానానికి ఇచ్చిన మాట ప్రకారమే ఆయన ఇప్పుడు గౌరవప్రదంగా తప్పుకుంటున్నారు. ఒకవైపు అధికార మార్పిడి ప్రశాంతంగా జరుగుతున్నట్లు కనిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో సిద్ధరామయ్య అభిమానులు, మద్దతుదారులు మాత్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బెంగళూరులోని సిద్ధరామయ్య నివాసం బయట పెద్ద ఎత్తున మద్దతుదారులు గుమిగూడి నిరసన ప్రదర్శనలు చేపట్టారు. సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగాలని, ఆయనను మార్చవద్దంటూ కాంగ్రెస్ అధిష్టానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెంగళూరు వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

**సిద్ధరామయ్యకు హైకమాండ్ ఆఫర్..?**

రాష్ట్రంలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రిగా మార్గం సుగమం చేసినందుకు గానూ సిద్ధరామయ్యకు జాతీయ రాజకీయాల్లో కీలక పాత్రను కాంగ్రెస్ ఆఫర్ చేసింది. కేంద్రంలో పార్టీ వ్యవహారాల్లో అగ్రతాంబూలంతో పాటు రాజ్యసభ సీటు ఇస్తామని చెప్పినట్లు సమాచారం. అయితే ఈ అంశంపై సిద్ధరామయ్య తుది నిర్ణయాన్ని ఇంకా హోల్డ్‌లో పెట్టారని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

# ఎకరం రూ. 237 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది.

రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్ఆర్ కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్ లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్ అగ్రరాజ్యం అమెరికాతో పోటీ పడుతోందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనా, ఈ రికార్డు ధర హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు.

### ప్రపంచం భద్రత కోసమే

# ఇరాన్‌తో యుద్ధం

మొదటి పేజీ తరువాయి...

ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. హర్మూజ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోందని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేపట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్నికలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, కానీ ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదన్నారు. "ఇప్పటివరకు మేము సంతృప్తిగా లేం. కానీ చివరికి అవుతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం అంతర్జాతీయ జలమార్గమని, దీనిని ఏ దేశం నియంత్రించలేదని అన్నారు. "హర్మూజ్ అందరికీ తెరిచి ఉంటుంది. మేము పర్యవేక్షిస్తాం కానీ దానిపై ఎవరికీ పూర్తి నియంత్రణ ఉండదు" అని తెలిపారు. ఇదే అంశం ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో భాగమని వెల్లడించారు. అంతేకాదు ఒమన్‌కు కూడా ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ చర్చల్లో ఒమన్ జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. "ప్రపంచంలోని మిగతా దేశాల్లాగే ఒమన్ కూడా ప్రవర్తించాలి. లేకపోతే మేం చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉంటే, ఇరాన్ ప్రభుత్వ మీడియా ఓ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక అవగాహన ఒప్పందం కుదిరిందని, యుద్ధ పరిస్థితులను తగ్గించే దిశగా రెండు దేశాలు ముందడుగు వేసాయని పేర్కొంది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, గల్ఫ్ ప్రాంతం నుంచి సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని కథనంలో పేర్కొన్నారు.

### నీట్ ఘటనలో కేంద్ర మంత్రి

# రాజీనామా చేయాలి

మొదటి పేజీ తరువాయి...

లేదా పదవి నుంచి తొలగించడం జరిగేంత వరకు తన పోరాటం ఆగబోదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల న్నారు. "లక్షలాది మంది యువత వీధుల్లో ఉన్నప్పుడు 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో ఉన్నప్పుడు ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు, భవిష్యత్‌లో ఇలా నీట్ పేపర్ లీకేజీ అరికట్టేలా తగిన చర్యలు తీసుకునేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంది" అని రాహుల్ గాంధీ అన్నారు. నీట్ పేపర్ లీక్, రద్దు జరిగినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ విమర్శలు చేస్తూనే ఉన్నారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు.

అయితే, రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. దేశంలో అస్థిరత సృష్టించేందుకు, మోదీ ఆధ్వర్యంలోని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకే రాహుల్ ప్రయత్నిస్తున్నారని బీజేపీ విమర్శించింది. ప్రతిపక్షాలు, విదేశీ శక్తులు కలిసి రాహుల్ గాంధీ ద్వారా దేశంలో భారీ కుట్రకు తెరలేపాయని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ విమర్శించారు. ఏడాదిలో ప్రభుత్వాన్ని కూల్చాలనుకుంటున్నారని చెప్పారు. దేశంలో అరాచకాన్ని వ్యాపింప జేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ప్రజలు వరుసగా బీజేపీకి మద్దతు తెలపడంతో కాంగ్రెస్ పార్టీ నిరాశలో ఉందన్నారు. రాహుల్, అతడి సన్నిహితులు దేశానికి వ్యతిరేకంగానే ఉంటారని మంత్రి విమర్శించారు. రాహుల్ గాంధీని, ప్రతిపక్షాల్ని ఆయన టూల్ కిట్ గ్యాంగ్‌గా వర్ణించారు.

### జగన్‌కు ఇప్పుడు

# ట్యూబ్ లైట్ వెలిగింది

మొదటి పేజీ తరువాయి...

మహానాడులో మంత్రి లోకేశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవికాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. జెన్ జీ ఏమి ఆశిస్తుందో... ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సిఉ ందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని నారా లోకేశ్ వివరించారు. ఈ అంశంపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు తాను సవాల్ విసిరానని లోకేశ్ గుర్తు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందన్నారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కానీ డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. డీఎస్సీపై నాకు కానీ, ఏ అధికారికి గానీ ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని జగన్ పార్టీలోని నేతలను ఈ సందర్భంగా లోకేశ్ డిమాండ్ చేశారు. లెవన్ టీమ్ కెప్టెన్‌కు దమ్ముంటే నిరూపించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు లోకేశ్ సూటిగా సవాల్ విసిరారు. జగన్.. ఆయన కుటుంబ చరిత్రను తవ్వి తీయించారన్నారు. రాజారెడ్డి చేసిన అరాచకాలు, బైరైటీస్ గనుల కోసం వాళ్లు ఎంతమందిని హత్య చేశారనేది జనానికి తెలియచేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. తాను వైఎస్ జగన్ కాదని.. ఆయన లాగా తన వద్ద గొడ్డలి లేదంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎంను ఉద్దేశించి నారా లోకేశ్ పేర్కొన్నారు.


# ఘనంగా ఆదివాసీల సామూహిక వివాహాలు





**గోకవరం జయ జయహే ప్రతినిధి**

గోకవరం మే28: పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, రాజవోమ్మంగి మండలం, వట్టిగడ్డ గ్రామంలో దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఆదివాసీల సామూహిక వివాహ మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక గురువు చిన్న జీయర్ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సామూహిక వివాహాలో పాల్గొన్న 170 మంది పెళ్లి జంటలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 2 లక్షలు రూపాయలు విలువ చేసే పెళ్లి వస్త్రాలను ఉచితంగా అందజేశారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు సామూహిక వివాహల కార్యక్రమంలో పాల్గొని, నూతన వధువు,వరులకు పెళ్లి వస్త్రాలను పంపిణీ చేసి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు తరపున తాము సామూహిక విహాహాల కార్యక్రమంలో పాల్గొని, దంపతులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కంబాల శ్రీనివాసరావు సేవలు ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని చోట్ల విస్తరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, రామసేన పోలవరం ఇంచార్జ్ కడబాల సుధా, బత్తిన వీరాంజనేయులు, మండే గౌతమ్, నాగ రమేష్, వీరాంజలి, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, నందూరి దుర్గరావు తదితరులు పాల్గొన్నారు...




## తల్లికి వందనానికి అడ్డంకిగా మారిన కరెంటు బిల్లు

**చోడవరం మే 28 జయ జయహే**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన తల్లికి వందనం కార్యక్రమానికి కరెంటు బిల్లు అడ్డంకిగా మారిందని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దానిలో భాగంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తింపజేయడం శుభసూచకమనీ,కానీ తల్లికి వందనం రావడానికి ప్రతిపాదనలో 300 యూనిట్ల కరెంట్ బిల్లు చాలా అడ్డంకి గా ఉందని పలువురు వాపోతున్నారు.దానికి కారణం ఈ సంవత్సరం మండే ఎండలు, ఇళ్లలో ఉండే వృద్ధులు, రోగులు, బాలింతలు నిరంతరం ఫ్యాన్ వాడకం ద్వారా విద్యుత్ వినియోగం ఎక్కువవుతుందన్నారు. ఈ ప్రతిపాదన వలన కొన్ని వేల కుటుంబాలు ఈ పథకానికి దూరం అవుతున్నారన్నారు. కాబట్టి ఈ విషయంపై మంత్రి లోకేష్ పునరా ఆలోచన చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.



## ఘనంగా ఎన్ టిఆర్ జయంతి వేడుకలు

**విశాఖపట్నం జయ జయహే**

తెలుగు జాతికి గౌరవం తెచ్చిన మహానటుడు, ప్రజానాయకుడు ఎన్టీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా 11వ వార్డ్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య, సోదరభావం మరియు ఐక్యతను ప్రతిబింబిస్తూ జరిగింది.ఈ కార్యక్రమాన్ని 11వ వార్డ్ టీడీపీ ప్రముఖ నాయకులుమూగడ రాజారావు రగతి అచ్చుతారావు కాకి గంగా రాజు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మైనారిటీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ నాయకులు షేక్ కలీషా ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి గౌరవించారు.అంతేకాకుండా 11వ వార్డ్‌కు చెందిన ముస్లిం మైనారిటీ పెద్దలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని, షేక్ కలీషా సన్మానించి తమ అభిమానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనారిటీ పెద్దలు:షేక్ యాసీన్ బాబా షేక్ జాని షేక్ సర్దార్ షేక్ గఫ్ఫార్ ఎం.ఏ. రహీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగి, ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ ముగిశాయి.



## ఎస్.ఆర్.ఐ.పై వైఎస్ఆర్ శ్రేణులకు అవగాహన

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**

రాజమండ్రి నగరంలోని వీఎల్‌పురం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన బీఎల్‌ఏల ఎస్.ఐ.ఆర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీ, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సదస్సులో మాజీ ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, మాజీ రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి పాల్గొని బీఎల్‌ఏల పాత్ర, ఎస్.ఐ.ఆర్ విధానాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. పార్టీ బూత్ స్థాయి బలోపేతం, ఓటర్ల జాబితాల పరిశీలన, కేడర్ సమన్వయం వంటి అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ్ రావు, ఎస్.ఐ.ఆర్ టాస్క్ ఫోర్స్ సెంట్రల్ ఆఫీస్ టీమ్ సభ్యులు వామిశెట్టి పరమేశ్వర్ రావు, కృష్ణప్రియ, గుల్ల ఏడుకొండలు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు వాసంశెట్టి గంగాధర్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, సీనియర్ నాయకులు దాసి వెంకటరావు, 32వ వార్డు అధ్యక్షుడు బూడిద శరత్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

ఇక వివిధ వార్డుల ఇన్‌చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, యువ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని పార్టీ కార్యక్రమాలను గ్రామ, వార్డు స్థాయిలో మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సంకల్పించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## ఈనెల 30న అచ్యుతాపురంలో మెగా జాబ్ మేళా

**మాడుగుల మే 28 జయ జయహే**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఈనెల 30న అచ్యుతాపురం ఏ పీ ఐ ఐ సి, వన్ స్టాప్ సర్వీస్ సెంటర్ , సెజ్ లో సుమారు 20 బహుళజాతీయ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి ఎన్. గోవింద రావు గురువారం తెలియజేసారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, డిగ్రీ, పి జి వరకు చదువుకొని 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ, యువకులు పాల్గొనవచ్చున్నారు. కాబట్టి ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను నైపుణ్యం. ఏపీ.జిఓవి.ఐఎన్ వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డు తో పాటుగా ఎక్కువ రెస్యూమేలు,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్ లతో జాబ్ మేళా జరుగు ప్రదేశానికి ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరముల 81425 65416 నంబర్లను సంప్రదించగలరు.



## లోతట్టు నిర్వాసితులకు మంచినీరు అందించాలి

### సిపిఐ డిమాండ్

**చోడవరం, మే28, జయ జయహే**

చోడవరం లో లోతట్టు ప్రాంతాలకు మంచినీరు అందించాలనీ సిపిఐ కోరుతుంది. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో చోడవరం తామర చెరువు వీధి, సంతకి వీధి శివారు ప్రాంతాల్లో పర్యటించిన వారు అక్కడ మహిళలు మంచినీరు రాక సుమారుగా కిలోమీటర్ దూరం వెళ్లి మంచినీళ్లు తెచ్చుకొని దాహం తీర్చుకునే పరిస్థితినీ గుర్తించారు.అధికారులు అసమర్థత వల్ల పర్యవేక్షణ లోపం వల్ల పైఎగువ ప్రాంతాల్లో ఉన్న నిర్వాసితులు నీరు వృధా చేయడం వల్ల లోతట్టు ప్రాంతం వైపు నీరు చేరే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అక్కడ ప్రజలు జీవన పరిస్థితి మంచినీరు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో చాలా సందర్భాల్లో పంచాయతీ అధికారులు తెలియజేసిన పట్టించుకోలేదని అక్కడున్న నిర్వాసితులు వాపోతున్నారు. అధికారులు చోడవరం మేజర్ పంచాయతీ లో ఉన్న ప్రజలకు మంచినీరు అందకపోవడం దుర్మార్గమని కేవలం అధికారులు వైఫల్యం వల్ల మాత్రమే ఏర్పడుతుందని గతంలో జరిగిన గ్రామసభలో కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మంచినీరు సంబంధించి చోడవరం పంచాయతీలో లోపం ఉన్నదని అదే మాదిరిగా బురద నీళ్లు కలుషితమైన నీరు వస్తుందన్నారు.అధికారులు వెంటనే సమస్య పరిష్కారం చేసి చందకు వీధి శివారులో ఉన్న ప్రజలకు నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పంచాయతీ కార్యాలయం వద్ద మహిళతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గూనురు వరహాలమ్మ, చప్ప కుమారి ,శనివాడ సత్యవతి, పోతల సంతోషి, దోకల అమ్మాజీ ,పైడా నాగమణి, దేవి ,లక్ష్మి ,అప్పుల నరసమ్మ అరుణ, నారాయణమ్మ, స్థానికులు పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన మహానాడు

## సీనియర్ కార్యకర్తలు ఘన సత్కారం

**మాడుగుల, మే 28, జయ జయహే హే**



రెండు రోజులపాటు మాడుగుల నియోజకవర్గంలో తొమ్మిది క్లస్టర్లలో నిర్వహించిన డిజిటల్ మహానాడు ఘనంగా జరిగింది. 27వ తేదీ నా ప్రారంభమైన మహానాడు గురువారం సాయంత్రం తో ముగిసింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 1శీ3వ వ జయంతి పురస్కరించుకొని ప్రతి ఏడాది కన్నా భిన్నంగా ఎక్కడికక్కడ మహానాడు వైభవం అందరికీ తెలియ చెప్పాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు క్లస్టర్ల వారిగా నిర్వహించి రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పార్టీ సిద్ధాంతాలను కార్యకర్తలకు ప్రజలకు వివరించారు. మాడుగుల మండలంలో గల మాడుగుల కేజే పురం జిడిపేట క్లస్టర్ల పరిధిలో ఈ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో మనమందరం సభ్యులుగా ఉండడం గర్వకారణం అన్నారు. ఆనాడు ఆంధ్ర ఆత్మగౌరవాన్ని ఢిల్లీ కి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ వారు పాలనకు చరమగీతం పాడి పేదవారు సామ్రాజ్యానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. నాటి నుంచి నేటి వరకు ఎందరో పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా పార్టీ విజయానికి అభివృద్ధికి ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా గురువారం మాడుగుల బస్టాండ్ ఆవరణలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే తనయుడు అప్పలనాయుడు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ సన్యాసిరావు పుప్పాల రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పి లక్ష్మీనారాయణ, సహకార సంఘ అధ్యక్షుడు కే త్రినాధరావు, వీరవెల్లి కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి వడ్డే రాజ్ కుమార్, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, తేజ పురంలో క్లస్టర్ విజయలక్ష్మి ఇతర పార్టీ నాయకులు ఎల్ కాశిబాబు, మరువాడ ఈశ్వరరావు, వెంకటరమణ, భాస్కర్, నానాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖుల ప్రసంగాలను కార్యకర్తలు తిలకించారు. అలాగే పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న పలువురు కార్యకర్తలను ఈ సందర్భంగా సాలువులతో సత్కరించి అభినందించారు.

For a pure tomorrow.. జయహో

# అవసరం!

అవసరం
మనిషి అసలు రంగు బయటపడే సమయం.
అవసరం అయితే
చేతులు జోడించి వేడుకుంటారు
మాటల్లో వినయం కుమ్మరిస్తారు
"మీరు ఉంటే చాలు" అంటారు.
అవసరం తీరే వరకు
మనసున్న వాళ్లలా నటిస్తూ
వాడుకుంటారు.

పని పూర్తయ్యేంత వరకు
ప్రతి క్షణం దగ్గరగా తిరుగుతారు.
అప్పుడు మన విలువ
వాళ్లకి ప్రాణం లాంటిది.
అవసరం తీరిపోయాక
అదే మనిషిని
మాటలతో ఆడుకుంటారు.
మౌనంతో అవమానిస్తారు.
నిన్న అన్నా అన్న నోరు,
ఈరోజు
"నువ్వెవరు?" అన్నట్టు చూస్తుంది.
అవసరం ముందు
వినయంగా వంగిన తలలు,
అవసరం తీరాక
అహంకారంతో పైకెత్తుకుంటాయి.

మనిషిని కాదు
అతని ఉపయోగాన్ని మాత్రమే ప్రేమించే వాళ్లు
సంబంధాల విలువ ఎప్పటికీ తెలుసుకోలేరు.
కొంతమంది
అవసరంలో ఏడుస్తారు,
అవకాశం వచ్చినప్పుడు
ఎదుటివాడినే ఏడిపిస్తారు.

వాళ్లకు
మనిషి బాధ కనిపించదు
అతని అసహాయం మాత్రమే కనిపిస్తుంది.
అవసరం ఉన్నప్పుడు దగ్గరవ్వడం సులువు
అవసరం తీరాక కూడా
అదే గౌరవం నిలబెట్టుకోవడం కావాలి.
ఎందుకంటే
అవసరం తాత్కాలికం
మనిషిగా నిలిచే మనసు మాత్రం
శాశ్వతం.

డాక్టర్ విశ్వేశ్వరరావు కొణపల
రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్
9640687608

## సంక్షేమ పథకాల అమలులో
# తెలంగాణ మరో ముందడుగు

(సి.హెచ్.ప్రతాప్)

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని "చేయూత పింఛన్ పథకం -- 2026" కింద రెండు లక్షల కొత్త పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టడం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం మరింత విస్తరించడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత మూడు సంవత్సరాలుగా కొత్త పింఛన్ల మంజూరు నిలిచిపోయిన నేపథ్యంలో ఈ నిర్ణయం వేలాది పేద కుటుంబాలకు ఉపశమనాన్ని కలిగించనుంది.**





రాష్ట్రంలో ఇప్పటికే సుమారు నలభై రెండు లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. ఇప్పటివరకు మరణించిన పింఛన్ దారుల స్థానంలో వారి జీవిత భాగస్వాములకు మాత్రమే పింఛన్లు మంజూరు చేసేవారు. అయితే మార్చిలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో కొత్తగా రెండు లక్షల పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం నిధులు కేటాయించడం ద్వారా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టమైంది. గ్రామీణ ప్రాంతాల్లో జీవన వ్యయాలు పెరుగుతున్న తరుణంలో పింఛన్లు ఎంతోమందికి ప్రధాన ఆధారంగా మారాయి.

ఈ పథకం కింద వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు పింఛన్లకు అర్హులు కానున్నారు. జీవనాధారం లేని కుటుంబాలకు ఈ పింఛన్లు ఎంతో ఉపయుక్తంగా మారనున్నాయి. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఆదాయం లేని వారికి నెలవారీ పింఛన్ ఆర్థిక భరోసాను కలిగించనుంది. కుటుంబ సభ్యుల సహకారం లేని మహిళలకు ఈ పథకం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని భావిస్తున్నారు.

పథకానికి సంబంధించి ప్రభుత్వం కొన్ని స్పష్టమైన అర్హతలను నిర్దేశించింది. వృద్ధాప్య పింఛన్ పొందాలంటే దరఖాస్తుదారుడి వయసు కనీసం యాభై ఏడు సంవత్సరాలు ఉండాలి. వితంతు పింఛన్ కోసం భర్త మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. ఒంటరి మహిళలు పద్దెనిమిది సంవత్సరాలు నిండినవారై, కుటుంబ మద్దతు లేని పరిస్థితిలో ఉండాలి. వికలాంగుల విషయంలో కనీసం నలభై శాతం వైకల్యం ఉన్నట్లు ప్రభుత్వ వైద్యుల ధ్రువీకరణ తప్పనిసరి. వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారు సంబంధిత వైద్య ధ్రువపత్రాలను సమర్పించాలి.

దరఖాస్తు ప్రక్రియను ప్రభుత్వం ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించనుంది. సంబంధిత కార్యాలయాల నుంచి దరఖాస్తు పత్రాలను తీసుకుని పూర్తి వివరాలతో నింపాలి. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్ ప్రతులు, ఫోటోలు వంటి పత్రాలను జత చేయాలి. వితంతువులు మరణ ధ్రువీకరణ పత్రం, వికలాంగులు వైకల్య ధ్రువీకరణ పత్రం, వ్యాధిగ్రస్తులు వైద్య ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయబడతాయి.

ఈ పథకంలో మరో ముఖ్యమైన అంశం అర్హులైన పేద కుటుంబాలకు పది లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలను అందించడమే. పెరుగుతున్న వైద్య ఖర్చుల నేపథ్యంలో ఈ నిర్ణయం పేదలకు పెద్ద ఊరటనివ్వనుంది. ప్రతి నెలా పింఛన్ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ద్వారా పారదర్శకతను ప్రభుత్వం కొనసాగిస్తోంది.

సామాజిక భద్రతను బలోపేతం చేయడంలో చేయూత పింఛన్ పథకం కీలక పాత్ర పోషించనుంది. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, బలహీన వర్గాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ పథకం నిదర్శనంగా నిలుస్తోంది.

# దశ బాగున్న దిశ అనుసరించక తప్పదు

## వాస్తు వేధ దోషాలు

(పుట్టా శ్రీనివాసరావు)

దశ బాగుంటే దిశ ఏం చేయదంటారు.కానీ ఎంత దశ బాగున్న వాస్తు దిశ మాత్రం కచ్చితంగా అనుసరించాలి. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు మంచి జరగాలని కోరుకుంటూ వాస్తు అనుసరిస్తుంటారు. ఈ నేపథ్యంలో గృహాలలో వాస్తు దోషాలు, వాటి ఫలితాలు, ఎక్కడ ఏముండాలి? ఎక్కడ ఏం చేయకూడదు? వంటి వాటి గురించి ప్రముఖ జ్యోతిష్య పండితులు మామిడిపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి మాటల్లో విందాం.

కుడ్య వేధ: ఇల్లు కడుతూ ఉన్నప్పుడు తూర్పు ఉత్తరం ప్రహరీ గోడలు కాని ఇతరమైన గోడలు కాని పడమర, దక్షిణ దిశలకన్నా ఎత్తుగా ఉండకూడదు. అంటే పడమర దక్షిణ దిశల గోడలు ఎత్తుగా ఉండాలి.

తారతమ్య వేధ: ఇంట్లో ఎప్పుడూ దక్షిణ పడమరల వైపు పెద్దవారు నివసించాలి. తూర్పు ఉత్తరముల వైపు చిన్నవారు వుండాలి. అలా కాకుండా వ్యత్యస్తంగా అయినప్పుడు తారతమ్య వేధా దోషం కలుగుతుంది.

నత వేధ: ఇంటి ఆవరణలో తూర్పు ఉత్తర భాగములు ఎత్తుగాను, పశ్చిమ దక్షిణములు పల్లముగాను ఉండుట వలన నత వేధా దోషం కలుగుతుంది. దాని వలన చోర బాధలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవిస్తాయి.

కాంతి హీన వేధ: ఇంటిలోకి మొదటి, నాలుగు జాములో సూర్యరశ్మి సోకాలి. లేకపోతే కాంతి హీన వేధ దోషం కారణంగా భూత బాధలు పీడిస్తాయి.

క్షౌద్ర వేధ: ఇంట్లో ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ దిశల్లో పుట్టలు (చీమల పుట్టలు-పాముపుట్టలు) అదేపనిగా తేనె పట్టులు పెడుతూ ఉ ండడం మంచిది కాదు. అలా జరిగిన సందర్భాలలో కొన్ని నిర్మాణాలు అకస్మాత్తుగా భూమిలో కృంగిపోయిన సందర్భాలున్నాయి. దానినే క్షౌద్ర వేధ అంటారు.

పశు వేధ: ఇంటి ఆవరణలో ముందు భాగంలో పశువులు, గొర్రెలు, మేకలు వంటివి ఉండకూడదు. ఇంటి పశ్చిమ, దక్షిణ భాగాలలో ఉండాలి. గోవులైతే ఉత్తర ఈశాన్య భాగాలు శ్రేష్టం. గోవు గిట్టల ధూళి వలన ఎన్నో దోషాలు పరిహారమవుతాయి. గోవు గురించి వేద విజ్ఞానం కాని హిందూ మత విశ్వాసం కాని, కేవలం విశ్వాసం కాదు-అది కేవలం విజ్ఞాన ప్రధానమూ మానవ శ్రేయస్సుకూ సంబంధించిన సత్సంప్రదాయం.

కోణ దృగ్వేధ: ఇంటి స్థలంలో ఒక మూలగా ఇల్లు కట్టకూడదు. ఒకవేళ తప్పనిసరి ఐన పక్షంలో దానికి ప్రత్యేక ప్రహరీ నిర్మాణం చేయాలి. అలాగే ఇతరుల ఇంటి మూల ఇంటి గృహ ద్వారాన్ని ఛేదించకూడదు. ఇంటి మూలల వెంబడి ద్వారాలు ఉంచడం కూడా కోణ వేధగానే బాధిస్తుంది. ఈ కోణ వేధనే కొన్ని ప్రాంతాలలో 'కొంజెర' దోషం అని గ్రామీణ పద్ధతిలో పిలుస్తారు.

శైలవేధ: ఇంటికెదురుగా సింహ ద్వారానికెదురుగా కొండలు, గుట్టలూ ఉండకూడదు. ముఖ్యంగా తూర్పు ఉత్తర దిశలలో కొండలు, గుట్టలూ అసలు ఉండకూడదు. ఇంటి గోడల చివర్లలో కోట గోడల ఆకారంలో ఆర్చిలు కాని , కమాన్లు కానీ ఉండకూడదు. ఇల్లు నిర్మించే స్థలం కోణాకృతిలో ఉండకూడదు.

సత్రవేధ: ఇంటికి ఎదురుగా గాని సమీపంలో కాని రెండువందల గజాలలోపు సన్యాసాశ్రమాలు, అనాధాశ్రమాలు, ఆలయాలు ఉ ండకూడదు.

శల్యవేధ: శల్యములు అంటే ఎముకలు. ఇల్లు కట్టే స్థలం ముందుగా ఒక మనిషి నిలువు తవ్వి ఎముకలు, బొగ్గులు, ఊక వంటి నిషిద్ధ పదార్థాలు లేకుండా చూసుకోవాలి. ఇల్లు కట్టే స్థలంలో గర్భంలో గండశిల వంటివి ఉండకూడదు. అవి ఇంటిని కదిలిస్తాయి. హాని కలిగిస్తాయి.

కుల్యములు, అంటే కాలువలు, తటాకము అంటే చెరువులు, ప్రవాహాలు, ఇవి ముఖ్యంగా నైరుతి, వాయవ్యాలుగా కాని, ఈశాన్యము నుండి ఆగ్నేయముల వైపు కాని, దక్షిణ పడమరలుగా గాని ప్రవహించకుండా చూసుకోవాలి.

ఇంట్లో నీరు కూడా ఈశాన్యం వైపు పారేలా ఏర్పరుచుకోవాలి. ఇతరుల ఇంటి నీరు మన ఇంటి ఆవరణలోకి రాకుండా చూసుకోవాలి.ఈ వాస్తు నియమాలు చదివినప్పుడు, చెబుతున్నప్పుడు కఠినంగానే వినిపిస్తాయి. కాని కొంచెం జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ఇబ్బందులు రాకుండా కాపాడతాయి.

స్తంభహీన వేధ:-స్తంభహీన వేధని 'శంఖపాల వేధ' అని కూడా అంటారు. స్తంభములు (పిల్లర్లు) లేకుండా గృహ నిర్మాణము చేయకూడదు. స్తంభము అంటే స్థిరంగా నిలబడి యుండునది అని అర్థం. స్తంభములు వాస్తురీత్యా సరియైన సంఖ్యలో సరియైన పద్ధతిలో ఏర్పాటుచేస్తే ఆ ఇల్లు కూడా స్థిరంగా సుస్థిరంగా ఉంటుంది. స్తంభములు లేకుండా ఇల్లు నిర్మించరాదు. దానినే స్తంభహీన వేధ - శంఖపాల వేధ అంటారు. ఆ స్తంభాలు, సున్నాలేని సరిసంఖ్యలో ఉ ంటే చాలా క్షేమం. షోడశ సంఖ్యలో ఉంటే అంటే పదహారు సంఖ్యలో ఉంటే అత్యంత ఉత్తమం.

వికట వేధ: వికటము - అంటే వంకర. గృహము యొక్క సింహ ద్వారము విషయంలో చెప్పబడింది. 'వికటే సంతాన వేధ స్యాత్' వికట వేధ వలన సంతానమునకు హాని. సింహద్వార ప్రమాణం వంకరగా ఉన్నా - కొలతలు (ఆయము - మిగతా ద్వారముల సమన్వయ ప్రమాణముతో) హెచ్చుతగ్గులు మిట్ట పల్లాలు - సంకరమైన కలప - నిషేధితమైన కలప (తుమ్మ మొదలైనవి)తో చేయబడినా రెండు ద్వారముగా లేక ఒకే ద్వారము కలిగి ఉన్నా



మరొకరి ఇంటిలోది కొని తెచ్చిపెట్టినా.. రూపహీనంగా ఉన్నా ఆ ఇల్లు వికట వేధ కలిగిన ఇల్లుగా చెప్పవచ్చు. అందుకే వికట వేధ లేకుండా సింహ ద్వార నిర్మాణం చేయించాలి.

వృక్ష ఛాయ వేధ ;-వృక్ష ఛాయ కూడా వేధగానే పరిణమిస్తుంది. దిన సమయంలో గాని రాత్రి సమయంలో గాని రెండు మూడు ఝాముల వేళల్లో కాండము గల చెట్టుయొక్క నీడలు ఇంట్లో కాని ఇంటి మీద కాని పడకూడదు.

తూర్పున మర్రి, ఆగ్నేయంలో వేప, జామ దక్షిణంలో తెల్ల జిల్లేడు, అల్ల నేరేడు, పనస - నైరుతిలో శమీ వృక్షం - పడమర రావి చెట్టు ఉసిరిక చెట్లు - వాయవ్యంలో మేడి ఉత్తరంలో వెలగ - పనస. ఈశాన్యంలో మారేడు చెట్లు ఉంటే రక్షగా ఉంటాయి.

అగ్నివేధ: ఇంటిలో ఆవరణలోగాని ఇంటి సమీపంలో గాని చెత్త లాంటివి తగులబెట్టవలసి వస్తే అది ఇంటికి ఆగ్నేయ భాగంలో వచ్చేట్టు చూడాలి. ఆగ్నేయ భాగంలోకాక మరే దిశలోనైనా నిప్పు వెలగటం వల్ల ఆ ఇంటికి అగ్ని వేధా దోషం కలుగుతుంది. దాని వలన భార్యాపుత్రులకు హాని కలిగే అవకాశం ఉంది.

దహన వేధ: ఏదైనా ప్రమాదవశాత్తు ఇంటికి సంబంధించిన తలుపులు కాని కిటికీలు కాని పాక్షికంగా కాని పూర్తిగా కాని అగ్నిప్రమాదానికి గురైతే వాటిని వెంటనే తొలగించి కొత్తవి ఏర్పాటు చేసుకోవాలి. సగం కాలినవే కదా అని ఉపేక్షించరాదు.దాని వలన దహన వేధా దోషం తగులుతుంది. అలాగే ఇంట్లో పగిలిన అద్దాలు రెండు రూపాలుగా కనిపించే అద్దాలు, విరిగిన తలుపులు కలిగిన కిటికీలు ఉండరాదు. తలుపులు కాని, కిటికీలు కాని అదే పనిగా కిర్రుమనే శబ్దాలు కాని కీచుమనే శబ్దాలు కాని సృష్టించకూడదు. కోడు, కాళ్లు విరిగిన కుర్చీలు, బల్లలు వాడుకలో ఉంచకూడదు. వాటి వలన వేధా దోషమే కాకుండా, ప్రమాద బాధలు కూడా కలుగుతాయి. సహజంగా పేదవారు అక్కడా ఇక్కడా దొరికిన కలపతో గుడిసెలు, ఇళ్లు ఏర్పరచుకుంటారు. అందులో కాలిన వస్తువులు ఉ ండకూడదు. నట్టింట్లో బొగ్గులు ఉంచకూడదు. తాత్కాలికంగానైనా పోయకూడదు.

చతుష్కోణ వేధ: సహజంగా ఇల్లు కట్టేఈ సమయంలో సమ చతురస్రంగా ఉండాలనే ఉద్దేశంతో నిర్మిస్తారు. ఆ సంబంధంగా నాలుగు భిన్న కోణాలు ఏర్పడతాయి. దాని వలన చతుష్కోణములుగా మూలలను వేధిస్తాయి. అది మంచిది కాదు.

రక్త వర్ణ వేధ: ఇంటికి వేసే రంగుల విషయంలో, ఫ్లోరింగ్ విషయంలో రక్త వర్ణం గల రంగును వాడకూడదు.ఈ

వాయు వేధ: ఇంటికి దక్షిణ, పడమర దిశలలో తప్పకుండా కిటికీలు ఉండాలి. దక్షిణ దిశ నుండి మలయ పర్వతం గాలులు, పడమటి వైపు నుండి పడమటి కనుమలల గాలులు వైద్య శాస్త్రరీత్యా చాలా ఆరోగ్యకరమైనవి.మలయ పర్వతాలే నల్లమల కొండలు. అక్కడ నుండి వచ్చే గాలులకే మలయానిలం అని పేరు. అందుకే దక్షిణ, పడమరలకు, ఇంటికి కిటికీలు ఉండాలని మనఈ వాస్తు శాస్త్రం నిర్దేశించింది.

స్మశాన వేధ: ఇంటికి దగ్గరలో స్మశానం ఉండటం మంచిది కాదు. శవ దహనం చేసిన పొగను ప్రేత ధూమమంటారు. అది పారటం ఇంటిపైన కాని వ్యక్తిపైన కాని మంచిది కాదు.

గృహానికి ఆగ్నేయ, నైరుతి దిశలందు తూర్పు పడమరలలోనూ గోతులూ విపరీతమైన పల్లపు ప్రదేశమూ ఉండకూడదు.

ఉచ్చిష్ట వేధ: గృహావరణలో తూర్పు, ఉత్తర దిశలలో పెంటకుప్పలూ - ఉమ్ములూ, పేడకుప్పలూ, చెత్తకుప్పలూ ఉ ండకూడదు. ఈశాన్య దిశగా ఎప్పుడూ ఉమ్మివేయటం కానీ, మల మూత్ర విసర్జనలు కాని పనికి రావు. ఈ నియమం ఇంటికి మాత్రమే కాదు. బయటకు కూడా వర్తిస్తుంది. అలాగే సూర్యుడికి ఎదురుగా మల మూత్రాదులు చేయకూడదు. సూర్యుడు ఉన్న దిశబ నుండి వ్యతిరేక దిశలో ఆగ్నేయ నైరుతి భాగాలను ఉపయోగించాలి.

భిన్నదేహళీవేధ: 'దేహళి' అంటే 'కడప' ద్వారం దాటడానికి వేసే 'నడిమి పడిని' కడప అంటారు. కడప పట్టణానికి ఆ పేరు రావడానికి అది తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవుని కడప కావటమే. ఈ గడపను తొక్కుతూ ఇంట్లోకి కాని, దేవాలయంలోకి కాని వెళ్లకూడదు. దాటుతూ వెళ్లాలి. ఈ కడపను ద్వార ప్రమాణానికి అనుప్రమాణ రీతిలో నిర్మించాలి. అలా కాకుండా నిర్మిస్తే అది దేహళీ భిన్న వేధగా ఇంట్లో నివసించే వారికి అనేక రకములైన ఇబ్బందులకు గురి చేస్తుంది.

# బరి తెగించిన ఇసుక, మట్టి మాఫియా





## మాఫియాల అవినీతి, అక్రమాలు పాలకులు, అధికారులకు పట్టదా

### నిబంధనలకు నీళ్లు వదులుతున్న వైనం

**చోడవరం : మే 28, జయ జయహే**

చోడవరం చుట్టుపక్కల పలు గ్రామాల గుండా ప్రవహిస్తున్న జీవ నదులైన శారద, పెద్దేరు, బొడ్డేరు నదుల్లో ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదులుతూ,... ప్రధాన వంతెనలు ప్రభుత్వ కట్టడాలకు అతి సమీపంలో... అధికార కూటమి పాలకులు, ప్రభుత్వ అధికారుల అండ దండలతో బరి తెగించిన మాఫియా అనధికారకంగా ఇసుక, మట్టి తవ్వకాలు జరుపుతున్నారని స్థానికులు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏపీ వాల్టా, పర్యావరణ అనుమతి (ఈసీ) వంటి ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదులుతున్న ఇసుకాసురులు, మాఫియాకు..., వారిచ్చే లంచాలకు కక్కుర్తి పడుతున్న రెవెన్యూ, పోలీస్, పంచాయతీ అధికారులు, అధికార కూటమి ప్రభుత్వ పాలకులు నిద్ర మత్తు నటిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. మండలంలోని శారద, బొడ్డేరు పెద్దేరు నదీ పరివాహక గ్రామాలైన గవరవరం, లక్కవరం, జుత్తాడ, భోగాపురం, ముద్దుర్తి, గౌరీపట్నం, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా జెసిబి యంత్రాలతో ఇసుక, మట్టి అనధికార తవ్వకాలు, రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. ఏ.పి చిన్న ఖనిజ రాయితి నిబంధనలు ( ఏపీ ఎం.ఎం.సి.ఆర్), గనులు ఖనిజాల అభివృద్ధి మరియు నియంత్రణ చట్టం 1957 నిబంధనల ప్రకారం వంతెనలు, నిర్మాణాల స్థిరత్వాన్ని నిర్ధారించడానికి వాటి సమీపంలో ఇసుక తవ్వకాలు నిషేధించబడ్డాయి. ఏపి వాల్టా చట్టం ప్రకారం విలువైన ప్రభుత్వ కట్టడాలు వంతెనలకు 500 మీటర్ల పరిధిలో ఇసుక తవ్వకాలు పూర్తిగా నిషేధించబడ్డాయి. వీటన్నింటినీ రచించిన అధికారులు, పాలకులు గాడి తప్పుతూ..., అక్రమార్కులకు అక్రమంగా సహకరిస్తూ ప్రభుత్వ విధులను విస్మరిస్తూ, భావితరాలకు అంధకారాన్ని మిగుల్చుతున్నారని ప్రజా సంఘాలు స్థానికులు మండిపడుతున్నారు. అధికార కూటమి ప్రభుత్వం హయాంలో జిల్లాలో అతి పెద్దది, సుమారు 650 ఎకరాలు పైగా విస్తీర్ణం కలిగి వేలాది ఎకరాల సాగుకు ఆయకట్టుగా నిలిచిన మండలంలోని లక్ష్మీపురం పెద్ద చెరువు లో మట్టి మాఫియా అక్రమ తవ్వకాలు రవాణా తో మాఫియా డాన్ లు ప్రభుత్వానికి పంచాయితీకు రావలసిన ఆదాయాన్ని యదేచ్ఛగా దోచుకుంటున్నారు. ఎన్.ఎం.డి.సి. పేరుతో ఏర్పడ్డ చెక్ పోస్టుల్లో సెస్ వసూళ్లతో భారీ వసూళ్లు మొదలయ్యాయి. దీంతో భారీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు అక్రమ రవాణాలు, అధికారిక దందాలు కూటమి ప్రభుత్వంలో ఊపందుకున్నాయి. తక్షణమే ఉన్నతాధికారులు ప్రభుత్వ చట్టాలు ప్రకారం ఇసుక, మట్టి, గ్రావెల్ మాఫియాలు, ... వారికి సహకరిస్తున్న అధికారులు, పాలకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విలువైన ప్రకృతి సంపదను సంరక్షించాల్సిందిగా ప్రజా, మహిళ, కమ్యూనిస్ట్ అనుబంధ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా కంబాల సేవలు

## సోమలమ్మా తల్లి అన్నసమారాధనకు 1,11,116 రూపాయలు విరాళం





**గోకవరం జయ జయహే ప్రతినిధి**

పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, అడ్డతీగల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సోమలమ్మా అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని, బుధవారం రాత్రి నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, పాల్గొన్నారు. ఆలయంలో వారు అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు చీరను సమర్పించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,11,116 రూపాయలు భారీ విరాళం ప్రకటించారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో ఆ విరాళం చెక్కును రామసేన సభ్యులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు అమెరికాలో ఉ ఒడటంతో ఆయన ఆదేశాల మేరకు అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. కంబాల శ్రీనివాసరావు జగ్గంపేట, రాజానగరం నియోజకవర్గలతో పాటు గిరిజన ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గంలో కూడా తన సేవలను విస్తృతంగా నిర్వహిస్తున్నారన్నారు. గత ఏడాది కూడా అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,11,116 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని తెలుపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, పోలవరం జిల్లా రామసేన ఇంచార్జ్ కడబాల సుధా, నాగ రమేష్, వీరాంజలి, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, మంగరాతి పద్దరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన కొణతాల

**అనకాపల్లి మే బుధవారం 28. జయ జయహే.**

స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో పార్టీ పెట్టి 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకొచ్చిన మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రెండు రూపాయల పథకం ఆయనతోటే ప్రారంభించారని పేదవారి గుండెల్లో చిరస్థాయిగా గూడు కట్టుకున్నారని ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైనటువంటి స్థానానికి సంపాదించుకునే అటు నటనలోనూ ఇటు ప్రజా జీవితం తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నటువంటి మహా నాయకుడు ఆయనే అని పేర్కొన్నారు తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటి చెప్పిన మహనీయుడని ఎన్టీ రామారావు ని తెలుగువారు అంటే గుర్తింపు లేని రోజుల్లో దక్షిణ భారతీయులంతా మద్రాస్యులు అనే వారిని నందమూరి తారక రామారావు వచ్చిన నాటి నుంచే తెలుగువారు అనే గుర్తింపు ఆయన తీసుకొచ్చి మనకు గుర్తింపు ఇచ్చారని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా మైనార్టీలకు ప్రతినిధిగా ప్రజలు వచ్చినటువంటి నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది నందమూరి తారకరామారావుని ఆయన అన్నారు అటువంటి మహనీయుడు పార్టీ స్థాపించి 44 సంవత్సరాల అయిందని 44 సంవత్సరాలలో 23



సంవత్సరాల అధికారులు ఆ పార్టీ ఉందని ఈ పార్టీ బహుశా దేశంలో ప్రాంతీయ పార్టీలు ఎన్ని సంవత్సరాలు అధికారులు ఉన్నటువంటి దాఖలాలు లేవని ఆయన అన్నారు ప్రస్తుత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ని ఆదర్శంగా తీసుకొని వారి విధివిధానాలు కొనసాగిస్తూ ఇప్పటికే తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చిరస్థాయి ముద్ర వేసి పరిపాలిస్తున్నారని ఆయన అన్నారు ఈరోజు బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శాసనసభ్యులు రామకృష్ణ శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీయూ ఎఫ్ ఐ డి సి చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుచుకునే నాయకుడని పేద బడుగు బలహీన వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించిన మహానుభావుడని ఈ రోజునా ప్రతి పేదవాడి ఇంటిలోనూ ఎన్టీ రామారావు చిత్రపటం పార్టీ జెండా వారి ఇంటి పై రెపరెపలాడేదని ఈనాటికి కూడా కొందరు ఆయనను కొలిచే వారు ఉన్నారని ఆయన పేర్కొన్నారు ఆనాడు ఆయన పాలనలో చేసిన ఎన్నో మంచి సంక్షేమ పథకాలు ఈనాటికి కూడా వాటికి మెరుగులు దిద్ది అమలుపరుస్తున్నారని ఆయన కొనియాడారు అయినా సినిమా రంగ నటనలో ఆయనకు పోటీ ఎవరూ సాటి లేరని ఆయన నటించిన రాముడు, కృష్ణుడు కింద ప్రజలు ఈనాడు పూజిస్తున్నారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది



# హిందుత్వ భావజాల అభివృద్ధి కారణదాత వీర దామోదర్ సావర్కర్

**అనకాపల్లి మే గురువారం 28. జయ జయహే.**

హిందుత్వ భావజాల అభివృద్ధి కారణ దాత వీర్ దామోదర్ సావర్కర్ అని బ్రిటిష్ పాలన ఎదిరించడంలో త్యాగదనుడని గొప్ప దేశభక్తుడని వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ చూపిన ధైర్య సాహసాలు భారత స్వాతంత్ర ఉద్యమంలో యువకులకు స్ఫూర్తినిచ్చిన నాయకుడని కేంద్ర అడిషనల్ ప్రభుత్వం స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు బొడ్డేడ రాజగోపాల్ పేర్కొన్నారు కేంద్రం యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ (నెహ్రూ యువ కేంద్రం) ఆధ్వర్యంలో గురువారం శ్రీ గౌరీ గ్రంథాలలో జరిగిన వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1922లో రత్నగిరి కారాగారంలో ఉన్నప్పుడే ఆయన హిందుత్వ భావజాలాన్ని అభివృద్ధి చేశారని రాజగోపాల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు హిందూ జాతీయ వాదం ద్వారా భారతీయులందరినీ ఏకము చేయడమే ఆయన ప్రధాన లక్ష్యం కావడంతో భారతీయులు అందరికీ ఆ భావజాలం మార్గదర్శక నిలిచిందన్నారు. హిందూ మహాసభను బలోపేతం చేయడంలో వీర్ వినాయక్ దామోదర్ సావర్కర్ కీలక పాత్ర పోషించారని వీర అనే బిరుదును ఆయన చూపిన అసాధారణ ధైర్యానికి గుర్తింపుగా ప్రజలు ఇచ్చిన గౌరవం అని, భారతీయత జాతీయవాదం సంఘటన శక్తిపై ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు తన రచనల ద్వారా ఆయన ప్రజల్లో చైతన్యాన్ని , స్వేచ్ఛను రగిలించారన్నారు అండమాన్ సెల్యులర్ జైలులో అనుభవించిన కఠిన కారాకార శిక్ష ఆయన దేశభక్తికి నిదర్శమని అలాంటి గొప్ప మహనీయులు జయంతిని ఈరోజు ఆయనను గుర్తు చేసుకుంటూ జరుపుకోవడం ద్వారా, ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుకోవాలని, పునరుద్ధరించాలని కేంద్ర అడిషనల్ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు రాజగోపాల్ పేర్కొన్నారు మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతను జాగృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విభన్న కార్యక్రమాలు ప్రవేశపెట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, గౌరీ గ్రంథాన్ని మాజీ కార్యదర్శి మల్ల బాపు నాయుడు, సరగడం కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది



# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి**

రాజమహేంద్రవరం నగరంలో తెలుగుదేశం పార్టీ మహానాడు రెండవ రోజు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. నగరంలోని హోటల్ జగదీశ్వరిలో నిర్వహించిన సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మహానాడు రెండవ రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటసార్వభౌముడు ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని కొనియాడారు. తెలుగు ప్రజలకు రాజకీయాల్లో గౌరవ స్థానం తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభివృద్ధి కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. మహానాడు వేదికగా తీసుకునే తీర్మానాలు రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని, వారి అంకితభావమే పార్టీని ప్రజల్లో బలంగా నిలబెట్టిందని చెప్పారు.

అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్వయంగా కార్యకర్తలకు మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ మహానాడు వేడుకలను విజయవంతం చేశారు.

# అత్తా కోడళ్ళ వివాదం, విషాదం...

## అత్త బలి, కోడలు సేఫ్ ...

**చోడవరం : మే 28, జయ జయహే**



చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో గురువారం అత్త--కోడళ్ల మధ్య జరిగిన ఘర్షణ విషాదానికి దారితీసింది. గ్రామానికి చెందిన కె. పసలమ్మ (55)ను కోడలు కరకా నాగమణి తీవ్రంగా గాయపరచిన వైనంలో అత్త తీవ్రంగా గాయపడింది. ఈ ఘర్షణలో ఎడమ చేతికి తీవ్రంగా గాయపడిన పసలమ్మను వెంటనే ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కే టాక్స్ పేరుతో కాకినాడలో టీడీపీ నేతలు దోపిడీ

## 93 లక్షల టెండర్లో 50 లక్షల గోల్మాల్

## వైసీపీ నేతల వెల్లడి

**కాకినాడ (జయ జయహే)**

రాష్ట్రంలో ఎక్కడా లేని టాక్స్ విధానం కాకినాడ నగరంలో కే టాక్స్ పేరుతో టీడీపీ నేతలు అమలు చేస్తున్నారని అలాగే, చిన్న క్రీడా మైదానం చదును చేయడానికి సంబంధించిన టెండర్లో 93 లక్షల విషయం 50 లక్షల రూపాయలు గోల్మాల్ జరిగిందని నగరానికి చెందిన వైసీపీ నేతలు వెల్లడించారు. ఈ గోల్మాల్ సొమ్ము, ఈ టాక్స సొమ్మంతా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు కి వెళుతుందని పరోక్షంగా వారు విమర్శించారు. గురువారం కాకినాడ శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ వద్ద ఉన్న నగర వైసీపీ కార్యాలయంలో కాకినాడ నగర పాలక మాజీ కార్పొరేటర్, వైసీపీ నేత మళ్ళా కిషోర్ మాట్లాడుతూ సిటీ ఎమ్మెల్యేకు నెలకు ఒక కోటి 14 లక్షలు రూపంలో అవినీతి సొమ్ము చేరుతుందని వివరించారు. నగరంలో ఉన్న బ్రాందీ షాపుల ద్వారా ప్రతి బాటిల్ పైన పది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని అలాగే ఆశీలు పాట ద్వారా కే టాక్స్, రేషన్ బియ్యం కొనుగోలు, జూదం నెంబర్ గేమ్లను ఆడించడం, సర్కు రవాణా చేసే బార్జీ ఉచితంగా చేసే రెన్యువల్కు లక్ష రూపాయలను అదనంగా వసూలు చేస్తున్నారని కిషోర్ వివరించారు. జగన్నాధపురంలోని ఎంఎస్ఎన్ చారిటీస్ క్రీడాస్థలం తమ హయాంలో ఉచితంగా చదును చేసామని చెప్పారు. అందులో మట్టి విషయంలో పాత ఇంటికి సంబంధించి మట్టితో అక్కడ ప్లాస్టిక్ కవర్లు వచ్చాయన్నారు. అంతేగాని ఆ మట్టి




చెత్తాచెదారాలకు సంబంధించింది కాదని స్పష్టం చేశారు. దీనిపై తమ స్థానిక నాయకులు అప్పటి ఎమ్మెల్యే దృష్టికి తేగ తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని చెప్పారని ఈలోగా ఎన్నికలు రావడంతో అది చేయలేకపోయామన్నారు. అలా ఉచితంగా చదును చేయాల్సిన క్రీడా మైదానంకు టెండర్ పిలిపించడం 93 లక్షల గాను అందులో 50 లక్షలు అవినీతి చేతులు మారాయి అని చెప్పారు. ఈ సొమ్మంతా ఎమ్మెల్యే కె చేరిందని పరోక్షంగా వివరించారు. ఇక జగన్నాధపురం చిన్న మార్కెట్ మార్కెట్లో తాను కొన్ని దుకాణాలు తీసుకున్నానని వాటిని తన అనుచరులకి ఇచ్చి వ్యాపారం సాగిస్తున్నామంటూ అవగాహన లేకుండా తనపై అక్కడ స్థానిక నేతలు మాట్లాడుతున్నారన్నారు. వారిలో ఐదు దుకాణాలు వివిధ కారణాలు చేత చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకి ఇచ్చి వారిని ఆదుకున్నట్లు కిషోర్ చెప్పారు. తనపైన, అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడిపైన ఆధారాలు లేని ఆరోపణలు చేసి అభాసుపాలు అవ్వవద్దంటూ స్థానిక టీడీపీ నాయకులకు కిషోర్ హితబోధ చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు చక్క చక్రవర్తి, వాసిరెడ్డి చిన్ని, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ వైసిపిదే..!

## ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తాలి

## సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖపట్నం, మే 28, జయ జయహే**

రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తుందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆశీలుమెట్ట పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30న శనివారం జగదాంబ జంక్షన్ రమేష్ కన్వెన్స్ సెంటర్ లో బూతు లెవెల్ ఏజెంట్ ( బి ఎల్ ఏ )లతో నిర్వహించే సార్ (ఎస్ఐఆర్) ట్రైనింగ్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ అనేది ఓటర్ జాబితాలో సమగ్రతను కచ్చితంగా నిర్ధారించడానికి ఎన్నికల సంఘం చేపట్టే ప్రత్యేకమైన గడుపుతూ కూడిన ఇంటింటికి తనిఖీ కార్యక్రమం అన్నారు. 18 ఏళ్ళు నిండిన ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా ఓటు హక్కు కల్పించాలన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపి పార్టీ గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్ లు కోడిగుడ్ల శ్రీధర్, తోట పద్మావతి, బిపిన్ జైన్, పత్తిరపల్లి రాము, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర, జిల్లా వాణిజ్య విభాగం ప్రెసిడెంట్ ప్రసాద్, అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు జిల్లా అనుబంధ సంఘాల, సౌత్ అనుబంధ సంఘాల, వార్డ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి

## పూలమాలలు వేసి నివాళులర్పించిన గంటా

**విశాఖపట్నం, మే 29: (జయ జయహే )**

ఎన్టీఆర్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా టీడీపీ ముందుకు వెళ్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అందులో భాగంగానే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను మంత్రి నారా లోకేష్ మహానాడులో ప్రకటించారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103 వ జయంతిని పురస్కరించుకుని రామకృష్ణ బీచ్ వద్ద ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు.. కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. రాజకీయ పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే 100 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ ను కూకటి వేళ్లతో సహా పెకిలించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని అభివర్ణించారు. రాముడిగా, కృష్ణుడి పాత్రల్లో జీవించిన ఎన్టీఆర్ ను ప్రజలు సాక్షాత్తు దైవంతో సమానంగా చూసేవారన్నారు. పేదల కోసం రూ.2 కిలో బియ్యం వంటి పథకాలను అమలు చేసిన ఎన్టీఆర్ దేశంలో సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా అభివర్ణించారు. ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళా సంక్షేమానికి చంద్రబాబు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని చంద్రబాబు ప్రపంచ వ్యాపితం చేయగా.. లోకేష్ సంక్షేమ నిధికి శ్రీకారం చుట్టి కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలుస్తున్నారని వివరించారు. భారీ పెట్టుబడులు, విస్తృత ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగాలని ఆకాంక్షించారు. హైబ్రీడ్ విధానం ద్వారా మొదటి రోజు మహానాడులో 7.5 లక్షల మంది పాల్గొన్నారన్నారు. పార్లమెంటులో మహిళ బిల్లుతో సంబంధం లేకుండా టీడీపీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించడం పార్టీ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్, కార్యదర్శి లొడగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ హితంగా జీవించాలి

## ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలి

## యువతలో పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలి

## మహా వృక్షాలు మనమే కాపాడుకోవాలి

## నీరజ్ కుమార్, లెఫ్ట్ నెంట్ కల్నల్,

**అరకు (జయ జయహే)**

పర్యావరణ హితంగా జీవించాలి అని ఎన్ సి సి 13వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ నీరజ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకులోయ లో అల్లూరి సీతారామరాజు విద్యా సంస్థలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో ఎన్ సి సి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించి వివరించిన తరువాత ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలి అని కోరారు. యువతలో పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలి అని కోరారు. విద్యార్థులు, తద్వారా వారి కుటుంబాలకు అవగాహన కల్పించడం అవసరం అన్నారు. మహా వృక్షాలు మనమే కాపాడుకోవాలని, అతి పెద్ద వృక్షాలు అంటే అదొక జీవావరణ వ్యవస్థ అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని వివరించారు. అటవీశాఖ సబ్ డిఎఫ్ఒ కడలి శ్రీ వాణీ మాట్లాడుతూ అడవులు పుడమి తల్లి ఊపిరితిత్తులు అని అన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళి దే అని అన్నారు. జీవవైవిద్య పరిరక్షణ బాధ్యత మానవాళి దే అన్నారు. ఏ జీవి అంతరించినా దాని దుష్ప్రభావం మానవాళి మీదే పడుతుంది అని హెచ్చరించారు. ప్రకృతి వనరులను మనమే కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి ప్రతినిధి రాజేంద్రన్, సీనియర్ అసిస్టెంట్ గోవింద రావు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సామాజిక వనాలు చోదకుడు పి. రామరెడ్డి తదితరులు మాట్లాడారు.



# ఘనంగా రెండో రోజు మహానాడు

**భీమిలి, మే 28: (జయ జయహే)**

మహానాడు రెండవ రోజైన గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలోని వివిధ వేదికలను సందర్శించారు. పద్మనాభం, గెద్దపేట, భీమిలి, ఆనందపురం, జీవీఎంసీ 4 వ వార్డులో వర్చువల్ మహానాడు జరుగుతున్న తీరును సమీక్షించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న వారి కోసం ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య రూపకాలను తిలకించారు. గెద్దపేట, ఆనందపురం వేదికల వద్ద కార్యకర్తలు, నాయకులకు వడ్డించడానికి సిద్ధం చేస్తున్న వంటకాలను పరిశీలించారు. ఎంతమంది హాజరవుతున్నారు, ఎందరికి భోజన సదుపాయం సిద్ధం చేస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఆనందపురం మండలంలో స్వయంగా భోజనం వడ్డించారు. మహానాడు ప్రధాన వేదికపై ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు. సీనియర్ టీడీపీ నాయకులకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. పద్మనాభం వేదిక వద్ద మాజీ మంత్రి స్వర్గీయ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను పార్టీ వర్కింగ్ అధ్యక్షుడి హోదాలో నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో హర్షం ప్రకటిస్తూ మహిళ నాయకురాళ్లతో గంటా కేక్ కట్ చేయించి తినిపించారు.



# వినాయక్ దామోదర్ సావర్కర్ జీవితం యువతకు ఆదర్శం

**ధవళేశ్వరం,(జయ జయహే )**

కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో 'మై భారత్' ఆధ్వర్యంలో చరిత్ర మరిచిన స్వతంత్ర సమరయోధుడు కార్యక్రమం ధవళేశ్వరం స్థానిక వివేకానంద ఐటిఐలో జరిగింది. స్వాతంత్రం కోసం పోరాడుతూ అండమాన్ జైలులో 27 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అనుభవించిన వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి సందర్భంగా అవగాహన సదస్సు మరియు స్పీచ్ టెస్ట్ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఈఎస్ఐ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ మెంబర్ ఒంటెద్దు స్వామి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావర్కర్ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గొప్ప పోరాటం చేసారన్నారు. వారి త్యాగం, దేశభక్తి, సామాజిక చైతన్యం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. అండమాన్ సెల్యులర్ జైలులో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం ఆగలేదన్నారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాగుణం కలిగి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సావర్కర్ జీవితం మనకు సందేశం ఇస్తుందని ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్యసాయి, ఐటిఐ శిక్షకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్పీచ్ టెస్టు విజేతల కు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

# బుర్రకథ చెప్పడంలో ప్రసిద్ధి కుమ్మరి మాస్టారు

## కుమ్మరి మాస్టారు, సినీ దర్శకులు విఠలాచార్య వర్ధంతి కార్యక్రమం

**భీమవరం : (జయ జయహే )**

బుర్రకథ చెప్పడంలో కుమ్మరి మాస్టారు ప్రసిద్ధి చెందిన కళాకారుడు అని, రామరాజ్యం బుర్రకథను రక్తికట్టించి అందరి ప్రశంసలను అందుకున్నారని కళా రంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి మల్లుల సీతారామ్ ప్రసాద్ అన్నారు. భీమవరం వెంకట్రామ థియేటర్ ప్రాంగణంలో గురువారం పట్టణ కళాకారుల సంఘం అధ్వర్యంలో కుమ్మరి మాస్టారు (దార అప్పలనారాయణ) వర్ధంతి, తెలుగు సినిమా దర్శకులు బి విఠలాచార్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కుమ్మరి మాస్టారు ఎక్కువగా రామరాజ్యం, బాలనాగమ్మ, ఆంధ్రకేసరి, బొబ్బిలి యుద్ధం వంటి కథాంశాలు ప్రదర్శించేవారన్నారు. తెలుగు సినిమా రంగంలో కాలుపెట్టి కాంభోజరాజు కథ, కన్యకా పరమేశ్వరి కథ, రైతుబిడ్డ, శభాష్ పాపన్న చిత్రాల్లో బుర్రకథ కళాకరునిగానే కనిపించి వినిపించారని అన్నారు. ప్రజా నాట్య మండలి సభ్యులు ఎస్ కే చాన్ భాషా, శోభన్ బాబు సేవా సమితి అధ్యక్షులు భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ విఠలాచార్య అంటే జానపదాలే నని, ఎన్టీఆర్ తో తొలిసారి తెరకెక్కించిన బందిపోటు చిత్రం తరువాత జానపదాల్లో విఠలాచార్య మార్కు కనిపించసాగిందన్నారు. శ్రీ మావుళ్ళమ్మ దేవస్థాన ట్రస్ట్



సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కుమ్మరి మాస్టారు హాస్య నటనాధురీణ బిరుదాంకితుడని, 1966లో భీమవరం త్యాగరాజు ఆరాధనోత్సవాలలో స్వర్ణ సింహతలాటాలు, కరకంకణాలు బహుమతిగా పొందారన్నారు. 1988లో ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఆధ్వర్యంలో కళాప్రపూర్ణ గౌరవం అందుకున్నారన్నారు. కార్యక్రమంలో గంటా సుందర్ కుమార్, నందమూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఆశయ సాధన కోసం పని చేయండి



### లీగల్ సెల్ సమావేశంలో కే కే రాజు

**విశాఖపట్నం, మే 28, జయ జయహే**

వైసీపీ విశాఖపట్నం జిల్లా లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కె.కె రాజు, విశాఖపట్నం జిల్లా లీగల్ సీల్ అధ్యక్షులు బాజి నాయుడు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశం సీతమ్మధారలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు పాల్గొని మాట్లాడుతూఅందరూ కలిసిమెలిసి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. జగన్ లక్ష్యాలు, ఆశయాలు, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత మనందరికీ తెలిసిందే. ఆయన ప్రతి ఆలోచన కూడా ప్రజల సంక్షేమం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసమే ఉంటుంది. డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు హక్కులు ఎలా అందాలి, ప్రభుత్వాలు ప్రజల పట్ల ఎలా బాధ్యతగా ఉండాలి, ప్రజల జీవన ప్రమాణాలు ఎలా మెరుగుపడాలి అనే అంశాలపై లోతుగా ఆలోచించే ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిఅని అలాంటి మహానేత ఆశయ సాధన కోసం మనందరం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజలకు సేవ చేయడానికి కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ రాజకీయంగా ఎదగాలనే ఆశ ఉండాలి. కార్పొరేటర్ కావాలని, సర్పంచ్ కావాలని, ఎమ్మెల్యే, ఎంపీ వంటి పదవులు సాధించాలని ప్రతి కార్యకర్తలో లక్ష్యం ఉండాలి. అయితే ఆ పోటీ ఆరోగ్యకరంగా ఉండాలి. కలిసి కష్టపడి పార్టీని ముందుకు తీసుకెళ్లాలి గానీ, పని చేసే వారిని వెనక్కి లాగే పరిస్థితి ఉండకూడదు. ఇప్పుడు పార్టీ వ్యవస్థ పూర్తిగా మారింది. టెక్నాలజీ పెరిగింది. ఎవరు నిజంగా కష్టపడుతున్నారు, ఎవరు పార్టీ కోసం పనిచేస్తున్నారు అన్నది అధిష్టానానికి స్పష్టంగా తెలుస్తోంది. అందువల్ల కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. ఈరోజు రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు ప్రమాదంలో ఉన్నాయి. ప్రజల హక్కుల గురించి ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. సమస్యలు చెబితే అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ పరిస్థితుల్లో న్యాయవాదుల పాత్ర చాలా ముఖ్యమైనది. రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల హక్కుల కోసం కోర్టుల్లో పోరాడే శక్తి న్యాయవాదులకే ఉంది. అందుకే లీగల్ సెల్ మరింత చైతన్యవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ హాస్టళ్ల పరిస్థితి కూడా దారుణంగా మారింది. నిర్వహణ సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో విద్యార్థి విభాగం హాస్టళ్లను సందర్శించి సమస్యలను వెలుగులోకి తీసుకురాగానే నాయకులపై అక్రమ కేసులు పెట్టిన ఘటనలు మనం చూశాం. సోషల్ మీడియా కార్యకర్తలపై కూడా అన్యాయంగా కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజల గొంతును అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయినప్పటికీ మనం వెనక్కి తగ్గకుండా చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగించాలి. జగన్‌మోహన్ రెడ్డికి లీగల్ సెల్ మీద ఎంతో నమ్మకం ఉందన్నారు. ప్రతి మంగళవారం, బుధవారం ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రజల కోసం పోరాడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. ఈరోజు ఇంత పెద్ద ఎత్తున మీరు అందరూ హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో మరింత ఐక్యంగా, చైతన్యవంతంగా పనిచేయాలి. ప్రతి కార్యకర్త కష్టానికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది. 2029లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని మనందరికీ నమ్మకం ఉంది. ఆయన నాయకత్వంలో ప్రతి కష్టపడే కార్యకర్తకు తగిన ప్రాధాన్యం, గౌరవం లభించేలా మేమంతా కృషి చేస్తాము. గతాన్ని మర్చిపోయి కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, న్యాయం కోసం మనందరం కలిసికట్టుగా పోరాడాలన్నారు . ఈ సమావేశంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు , మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, లీగల్ సెల్ నాయకులు సేనాపతి అప్పారావు , సింహాద్రి అధిక సంఖ్య లీగల్ సెల్ రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా పథకం మళ్లీ ప్రవేశపెట్టాలి

### కార్యకర్త సహజ మరణానికి కూడా రూ.లక్ష పారితోషకం ఇవ్వాలి

### జిల్లా మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఖలీల్

**జయ జయహే - ప్రత్యేక ప్రతినిధి :**



చంద్రన్న బీమా పథకం మళ్లీ ప్రవేశపెట్టాలని , కార్యకర్తల సహజ మరణానికి రూ. లక్ష రూపాయలు పారితోషకం అందించాలని జిల్లా టిడిపి మైనార్టీ ప్రెసిడెంట్ షేక్. ఖలీల్ తీర్మానం చేయాలని ప్రవేశపెట్టారు. ఓజిలి పెద్దపరియ క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న స్రవంతి ఆడిటోరియం స్టేడియంలో మే నెల 27 28 తేదీలలో జరుగుతున్న వర్చువల్ మహానాడులో ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి ఖలీల్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీని నమ్ముకొని పార్టీకి విధేయతగా ఉన్న సీనియర్ సిటిజన్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కార్యకర్తలకు పార్టీ ఒక భరోసా కల్పించాలని ఆయన కోరారు. గతంలో 2014 నుంచి 2019 వరకు అప్పటి ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రన్న బీమా పథకం ప్రవేశపెట్టి ఎంతోమంది పేదలకు సహాయం చేశారని అదే పథకాన్ని ఇప్పుడు ప్రవేశపెట్టాలని, సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ప్రమాద బీమా జరిగితే 5 లక్షలు అని పార్టీ ఆదేశించిందని, అలా కాకుండా సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు సహజ మరణం పొందితే రూ.లక్ష రూపాయలు ఇవ్వాలని తీర్మానం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కంకణాల వరప్రసాద్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## "అన్న" విధానాలకు కట్టుబడి ఉన్నా...!


### ప్రశ్నించే నైజం ఎన్టీఆర్ నుంచే అలవడింది

### తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్

**విశాఖపట్నం, మే 28, జయ జయహే**

తెలుగు దేశం పార్టీకి దూరంగా ఉన్నప్పటికీ.. తెలుగు దేశం విధానాలకు ఎల్లపుడూ కట్టుబడి ఉంటానని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ అన్నారు. తెలుగు జాతి ఆత్మ గౌరవం, విశ్వ విఖ్యాత నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత నందమూరి తారక రామారావు 103వ జయంతిని గురువారం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించారు. ఇదే క్రమంలో విశాఖ సాగర తీరంలోని ఎన్టీఆర్ విగ్రహానికి బి.వి.రామ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ కూడు, గూడు, ఉపాధి కల్పించాలన్న అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తెలుగు శక్తి కృషి చేస్తోందన్నారు. తప్పు ఎవరు చేసినా ప్రశ్నించే నైజం తనకు ఎన్టీఆర్ నుంచే అలవరిందన్నారు. గతంలో వైసీపీని తప్పుదాలను ఎలా ఎండగట్టానో.. ప్రస్తుతం తెలుగు దేశం తప్పులను కూడా వ్యతిరేకిస్తున్నానని తెలిపారు. గతంలో తెలుగు దేశం పార్టీ నాదే అని భావించాను.. పార్టీ కష్ట కాలంలో నాటి ప్రజా కంటక వైసీపీ పై పోరాటాలు చేశాను. కానీ ఏనాడూ పదవుల కోసం పాకులాడ లేదు అని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కూడా ఎవరికీ భయపడేది లేదన్నారు. తన ఆఖరి రక్తపు చుక్క వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం కొన సాగుతుందన్నారు. అనంతరం ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసే ప్రజలకు పంచి పెట్టారు.

# కలెక్టరేట్లలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు






**విశాఖపట్నం, మే 28, జయ జయహే**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టరేట్లలో ఘనంగా జరిగాయి. విశాఖ కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం ఉదయం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి నివాళులు అర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే అనకాపల్లి జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## విద్యార్థులు లక్ష్యా సాధనకు అంకితభావం అవసరం

### క్రమశిక్షణ పట్టుదల ముందు చూపుతో కృషి చేయాలి

### ఎన్ సీ సి కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ శశాంక్ కుష్వాహ్

### ప్రణవి కళాశాలలో ఎన్సిసి నూతన భవనం ప్రారంభం

**టెక్కలి మే 28 జయ జయహే**

సమాజంలో యువత విద్యార్థులు తమ భవిష్యత్తు పరిపూర్ణత చేసుకునేందుకు మంచి అంకితభావం గల లక్ష్యంతో ఉత్తమ మార్గాల వైపు పయనించాలని దీనికి కావలసిన క్రమశిక్షణ పట్టుదల ఒకటే ముఖ్యమైన మార్గమని ఎన్సిసి 14వ ఆంధ్ర బెటాలియన్ శ్రీకాకుళం కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ శశాంక్ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం లోని నౌపడ ఆర్ఎస్ వద్ద గల ప్రణవి కళాశాల ఆవరణలో ఉన్న ఎన్సిసి ఆధునిక భవనాన్ని ఆయన తో పాటు కళాశాల చైర్మన్ డా ,పేడాడ పరమేశ్వర రావు, డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ అజాద్, ప్రారంభించారు. ఈ సందర్భంగా శశాంక్ కు స్వాహ్ ఎన్సిసి క్యాడిట్లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి క్రమశిక్షణ అలవర్చుకుని అంకిత భావంతో అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. కళాశాలలో ఉన్న విద్య అవకాశాలను వాతావరణాన్ని సద్వినియోగం చేసుకొని సమాజశీ, కుటుంబాలకు ప్రయోజకులు గా తయారు కావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి 14వ ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రదీప్ కెమీ నన్, బల్వంత్ సింగ్, పే డాడ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు, డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ అజాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రామారావు, సిటిఓ కే రుక్మాంగధరరావు, ఈ ఎస్ ఎం బి మల్లేశ్వరరావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ బో గస్వామి అధ్యాపకులు నర్తు కృష్ణారావు, రామారావు, జి కుమారి, ఎస్ రాజా, ఎం అప్పన్న, స్రవంతి, నీలిమ ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.



## సమస్యలు లేని గ్రామాలే లక్ష్యం...!

### నేడు చోడవరంలో "ఒక నెల -- ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి , మే 28, జయ జయహే**

ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కారం మరియు రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన కార్యక్రమం "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని చోడవరంలో శుక్రవారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు మరియు భూపరిపాలన కమిషనర్ మార్గదర్శకాలు ప్రకారం ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలోని చోడవరం అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం చోడవరం మండలం కేంద్రంలోని " మాధవ ఫంక్షన్ హాల్, కొత్తూరు జంక్షన్, చోడవరం మండలం" లో ఈ కార్యక్రమాన్ని చోడవరం నియోజకవర్గ శాసనసభ్యులతో కలసి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి అర్జీలు మిగిలి ఉండకుండా, పూర్తిగా సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజల ఫిర్యాదుల పరిష్కార సేవలను వారి ఇంటి వద్దకే చేర్చడం, ప్రజల నుండి వచ్చే గ్రీవెన్స్ (ఫిర్యాదులను) కేవలం ఒక్క నెల వ్యవధిలోనే పరిష్కరించడం, ఒకే సమస్యపై ప్రజలు పదేపదే అర్జీలు పెట్టుకునే అవసరం లేకుండా శాశ్వత పరిష్కారం చూపడం మరియు కోర్టు వివాదాలను తగ్గించడం అదేవిధంగా శాచ్యురేషన్ (సంతృప్తి) పద్ధతిలో రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా మార్చడం ముఖ్య ఉద్దేశమని, ప్రభుత్వ పరిపాలనపై పౌరుల్లో నమ్మకాన్ని, సంతృప్తిని పెంపొందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చోడవరం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు, వివిధ శాఖలకు చెందిన తమ సమస్యలు, ముఖ్యంగా రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను రేపు ఉదయం 10 గంటలకు జరిగే ఈ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి, త్వరితగతిన పరిష్కరించుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. చోడవరం నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన ప్రతిష్టాత్మక ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారుల నుండి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు హాజరుకావాలని ఆదేశించారు. చోడవరం నియోజకవర్గ పరిధిలోని మండల అధికారులు, నాలుగు మండలాలకు చెందిన విలేజ్ రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని పూర్తి గ్రామీణ సమాచారం మరియు రికార్డులతో సదస్సుకు రావాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు అందిన మొత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించబడిన దరఖాస్తుల వివరాలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్యతో పాటు ఒకే వ్యక్తి నుండి ఒకే సమస్యపై పదేపదే వచ్చిన పునరావృత అర్జీల వివరాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

For a pure tomorrow.. జయ జయహే

# ఘనంగా మహానాడు ముగింపు





**కొయ్యూరు : (జయ జయహే )న్యూస్ మే 29**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో గురువారం జరిగిన మహానాడు రెండో రోజు సభ ఘనంగా ముగిసింది. మహానాడు సభ పాడేరు నియోజకవర్గ అబ్జర్వర్ కొణతాల రత్నకుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2029 సాధారణ ఎన్నికల్లో గొడ్డలి పార్టీ చేయబోయే నీచ రాజకీయాలు, అరాచకాలను టీడీపీ ప్రతి కార్యకర్త గుర్తించి అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాల మేరకు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను కేక్ కట్ చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, క్లస్టర్ ఇంచార్జులు బోనంగి సత్యవతి, ఎస్. మీనా, కో-ఆపరేటివ్ చైర్మన్ సాంబశివరావు, గర్రెంగి రాజేశ్వరి, బండారు సామమూర్తి, బంటు లక్ష్మణ్, మేడిపోయిన సత్తిబాబు, అనిశెట్టి చిరంజీవి, గాడి శ్రీరామ్ మూర్తి, పిటా సింహాచలం, శ్యామల వరలక్ష్మి, లోత సింహాచలం తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆకట్టుకుంటున్న ఆర్గానిక్ మ్యాంగో మేళా

## ప్రారంభించిన 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్

## రకరకాల వెరైటీలతో ఆకట్టుకుంటున్న మేళ

**విశాఖపట్నం, మే 28, జయ జయహే**

రకరకాల వెరైటీలు, విభిన్న రుచులతో విశాఖ వాసులను ఎంతగానో ఆకట్టుకుంటున్న ఆర్గానిక్ మ్యాంగో మేళ గురువారం సాయంత్రం ప్రారంభమైంది. గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం నేతృత్వంలో లాసెన్సుబే కాలనీ కామత్ హోటల్ పక్కన ఉన్న బిజెపి కార్యాలయం ఆవరణలో ఈ మేళాను రాష్ట్ర 20 సూత్రాల అమలు కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ ప్రారంభించారు. 20 స్టాళ్లతో ప్రారంభమైన ఈ మేళా విశాఖ వాసుల మామిడి దాహార్తిని తీర్చనుందని ఈ సందర్భంగా లంకా దినకర్ అన్నారు. పూర్తిగా సేంద్రియ పద్ధతుల్లో ఎరువులు, రసాయనాలు, క్రిమిసంహారక మందులు లేకుండా ప్రకృతి పరంగా పండించిన మామిడి అందుబాటులోకి రావడం విశాఖ వాసుల అదృష్టమని పేర్కొన్నారు. ఈ మామిడిని పండించడానికి కూడా ఎటువంటి కెమికల్స్ వాడకపోవడం నిజంగా మంచి పరిణామం అని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి దోహదం చేస్తుందని అన్నారు.

**ఎన్నో రకాలు...!**

గురువారం ప్రారంభమైన ఈ మేళ శుక్ర శని ఆదివారాల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని గో ఆధారిత వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ చెప్పారు. ఈ మేళాలో




బంగినపల్లి, సువర్ణరేఖ, రసాలు ,ఇమామ్ పసంద్, అమృతం, స్వాగతం, చిలుకలు మామిడి, పంచదార కలిసా, మల్లిక, కొబ్బరి మామిడి, దసేరి , పలుకులు, జహంగీర్ , ఆల్ఫా న్సో, మియాజాకి, పలు నాటు వెరైటీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ పూర్తిగా సేంద్రయంగా పండించినవేనని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నగర అధ్యక్షుడు పరుశురామరాజు మాట్లాడుతూ, సేంద్రియ మామిడి పళ్ళమేళా కు బిజెపి కార్యాలయం వేదిక కావడం హర్షనీయమని అన్నారు . విశాఖ నగర ప్రజల ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయల సంఘం కార్యదర్శి సవ్వాకుల అశోక్ , వ్యవసాయదారుల సంఘం రాష్ట్ర నాయకుడు పీ ఎల్ ఎన్ రాజు, మామిడి పంట నిపుణుడు అప్పాజీ, పలు మామిడి రకాల అభివృద్ధి చేసిన రైతు శాస్త్రవేత్త కొంగర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

## మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత

## ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక

## కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే!

## విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

## అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

**జయ జయహే**

హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు. కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.



మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్ , బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు.



# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు

## కేంద్రానికి సిఫార్సు చేసిన కొలీజియం

**జయ జయహే**

సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

# త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

## కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీం నోటీసులు

**జయ జయహే**

ఎన్‌సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

# క్వారంటైన్ నిబంధనల్లో లోపాలు!?

## భారత మామిడిపై జపాన్ నిషేధం

**జయ జయహే**

భారత మామిడి ఎగుమతిదారులకు జపాన్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ సీజన్‌కు గాను భారత మామిడి పండ్ల దిగుమతులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లోని క్రిమిసంహారక కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవని జపాన్ తనిఖీ బృందం గుర్తించడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిణామంతో మామిడి ఎగుమతిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని రెహ్మాన్‌పూర్‌లో ఉన్న ఒక ప్లాంట్‌లో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ (వీహెచ్ టీ) ప్రక్రియలో లోపాలు ఉన్నట్లు జపాన్ అధికారులు గుర్తించారు. పండ్లను తెగుళ్లు, కీటకాల నుంచి రక్షించడానికి ఈ ప్రక్రియ చాలా కీలకం. ఈ నేపథ్యంలో, మార్చి 2 తర్వాత జారీ చేసిన భారతీయ సర్టిఫికెట్లతో వచ్చే మామిడి షిప్‌మెంట్‌లను అంగీకరించబోమని జపాన్‌కు చెందిన యొకోహామా ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ నిషేధం కారణంగా కేసర్, అల్ఫాన్సో, లంగ్రా, బంగినపల్లి వంటి ప్రసిద్ధ రకాల ఎగుమతులు నిలిచిపోయాయి. భారత మామిడి ఎగుమతిదారులు ఇప్పటికే పలు సవాళ్లతో సతమతమవుతున్నారు. పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఎగుమతులు 20-30 శాతం పడిపోయాయి. రవాణా ఖర్చులు పెరగడంతో పాటు, కంటైనర్ల కొరత కూడా వేధిస్తోంది. మరోవైపు, దేశంలో తీవ్రమైన వడగాడ్పుల వల్ల పంట దిగుబడి తగ్గింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జపాన్ నిషేధం వారిని మరింత కుంగదీసింది. 1986 నుంచి 2006 వరకు కూడా పండ్ల ఈగల కారణంగా జపాన్ భారత మామిడిపై నిషేధం విధించింది. వీహెచ్ టీ ప్రక్రియను అమలు చేశాకే ఆ నిషేధాన్ని ఎత్తివేశారు. ప్రస్తుత సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం జపాన్‌తో చర్చలు జరుపుతున్నప్పటికీ, ఈ సీజన్‌లో ఎగుమతులు తిరిగి ప్రారంభం కావడం కష్టమేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ అవకాశాన్ని పాకిస్థాన్, వియత్నాం, థాయ్‌లాండ్ వంటి దేశాలు అందిపుచ్చుకుంటున్నాయి.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com